క్లుప్తంగా

కులవృత్తులకు పూర్వవైభవం



మహబూబాబాద్: కనుమరుగవుతున్న కుల వృత్తులకు పూర్వవైభవం తీసుకురావడానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కులను 37మందికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, వెంకన్న, రవి, జనార్దన్, రాజు పాల్గొన్నారు.

వెండి హారతి పళ్లెం బహూకరణ



కురవి: మహబూబాబాద్ జిల్లాలోని స్నేహనగర్‌కు చెందిన గోన శ్యామ్‌రావు–సునీత దంపతుల కుమారుడు గోన సాకేత్‌రావు జ్ఞాపకార్థం భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారికి 19తులాలతో తయారు చేసిన వెండి హారతి పళ్లెంను ఆలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, మాధవి, వినోద, వెంకన్న, రాజేందర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు నిర్వహించాలి

నెల్లికుదురు/నెహ్రూసెంటర్: గ్రామాల్లో విషజ్వరాలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు అన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీషకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి మల్లయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర: పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ రఘు బాబు, మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ సూచించారు. శనివారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ విజయ డైరీ ఆధ్వర్యంలో ఇన్టస్ కంపెనీ సాకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో, తొర్రూరు డైరీ చైర్మన్ సమ్మయ్య, గోపాల మిత్ర వెంకన్న యాదవ్, శేఖర్, యాకుబ్, మధు పాల్గొన్నారు.

ఎస్ఆర్ శంకరన్ వర్ధంతి



మహబూబాబాద్ అర్బన్/గూడూరు: గిరిజన సంక్షేమ శాఖలో ఎస్సీ, గిరిజన సంక్షేమ గురుకులాల ఫౌండర్ మాజీ ఐఏఎస్ ఎస్ఆర్.శంకరన్ వర్ధంతి సందర్భంగా శనివారం గిరిజన, ఎస్సీ ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన శాఖ ఏఓ నాగసాగర్, ఎస్సీ, గిరిజన శాఖ అధికారులు పూర్ణ, సోమని, సారంగపాణి, తిరుపతి, రాఘవులు, శ్రీను, కోటేశ్వర్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్, మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, ముయ్యబోయిన వెంకన్న, శ్రీను, నరేష్, అనసూర్య, రజిత, రామక్క, శారద పాల్గొన్నారు.

ఉన్నోళ్లకే ప్రభుత్వ పథకాలా?



నెల్లికుదురు: అన్నీ ఉన్నవారికి ప్రభుత్వ పథకాలు కట్టబెట్టడానికేనా.. పోరాడి రాష్ట్రాన్ని సాధించుకుంది అని గిరిజన ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇనుగుర్తి మండలం మీత్యాతండాలో శనివారం బతుకమ్మ చీరలు, గృహలక్ష్మి పట్టాలు, క్రికెట్ కిట్లు పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మికి నిరసన సెగ తాకింది. 5ఎకరాలు ఉన్న వారికి పోడుపట్టాలు, ఇల్లు ఉన్నవారికి గృహలక్ష్మి మంజూరు చేయడంపై తండావాసులు గొడవకు దిగారు. కార్యక్రమంలో రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీనాయక్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రామ అధ్యక్షుడిగా యాకాంబ్రం

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జల్లె యాకాంబ్రంను ఎన్నుకున్నట్లు, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు శనివారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పుట్ట ప్రభాకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా బోడ నరేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలే కేసీఆర్‌ను గెలిపిస్తాయి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



సీతానగరంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గూడూరు: తొమ్మిదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే తిరిగి మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని పలుగ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా పాటిమీదితండాలో రూ.2లక్షలతో జీపీ భవన నిర్మాణానికి, నాయకపల్లిలో రూ.5లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, దామరవంచలో రూ.69లక్షలతో బీటీ రోడ్డు, మర్రిమిట్ట శివారు ఎస్‌హెచ్ రోడ్డు నుంచి బంధాలగడ్డ వరకు రూ. కోటి 20లక్షలతో బీటీ రోడ్డు, వెంగంపేటలో రూ.80లక్షలతో బీటీ రోడ్డు, భూపతిపేటలో రూ.72లక్షలతో బీటీ రోడ్డు, సీతానగరంలో రూ.40లక్షలతో బీటీ రోడ్డు, అనంతరం రాములుతండా, చిర్రకుంటతండా, గాజులగట్టు, గుండెంగ గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం పలు చోట్ల మహిళలు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటక్రిష్టారెడ్డి, నూకల సురేందర్, జెడ్పీకో ఆప్షన్ ఎండి. ఖాసీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, పాటిమీదితండా సర్పంచ్ రాధనర్సింహానాయక్, ఎంపీటీసీ కిషన్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బెజ్జం రమేష్ పాల్గొన్నారు.

కుల వృత్తులకు సర్కారు చేయూత

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ: బీసీబంధు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మరిపెడ: వెనుకబడిన కులవృత్తుల వారి కుటుంబాలకు కేసీఆర్ సర్కార్ లక్ష రూపాయలు చేయూతనందించి ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో డోర్నకల్ నియోజక వర్గంలోని 7మండలాల బీసీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 188 మందికి చెక్కులను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశాడు. నియోజకవర్గంలో 1100 మందికి దళితబంధు చెక్కులను త్వరలో అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ శారద, మున్సిపాలిటీ చైర్మన్లు గుగులోతు సింధు, వీరన్న మున్సిపాలిటీ కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి నీరందించాలి

చిన్నగూడూరు: మండలంలో ప్రతి గ్రామానికి నీరందించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. వ్యవసాయ, పశువైద్య, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, ఆయా శాఖల అధికారులు నివేదికను చదివి వినిపించారు. మంగోరిగూడెం సర్పంచ్ నవీన్ తాగునీరు రాకా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇరిగేషన్ అధికారులను నిలదీశాడు. దీంతో ఎమ్మెల్యే స్పందించి ప్రతి గ్రామానికి నీరందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూల సునీత, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మంగపతిరావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువులో ముందుండేలా కృషి చేయాలి

గంగారం: మండలంలో శనివారం ఎమ్మార్సీ భవనంలో శిక్షక్ సంకల్ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లాక్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడారు. వసతుల పరంగా వెనుకబడిన ఈ మండలంలో విద్యాపరంగా ముందుండేలా ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలన్నారు. విద్యాపరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పదకొండు సూచికలను రానున్న రెండేళ్లలో సాధించాలని తెలిపారు. ఈసందర్భంగా కేజీబీవీ ప్రత్యేకాధికారి వకం సుజాత, నర్సిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొలకం లక్ష్మీనర్సులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, యాకలక్ష్మీ, ఆనందరావు, పెనుక రామస్వామి, సోలం నర్సింహారావు పాల్గొన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం

తొర్రూరు రూరల్: బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, లేగా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీజేపీ రూరల్ అధ్యక్షుడు బి.సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన 20 మంది యువకులు శనివారం బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు సాయి, యాకయ్య, సాయి, విష్ణువర్ధన్‌చారి, అశోక్‌చారి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

కేసముద్రం: మండలంలోని ధర్మారంతండాజీపీలో, శివారు వెంక్యాతండాలో గల అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ డెబోరా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈమేరకు పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రేమజ్యోతి, టీచర్‌లు లలిత, పద్మ, ఆయాలు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



కురవి: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) నుంచి కొత్తూరు(జీ), తాట్య తండా గ్రామాలను కలుపుతు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిప్రసాద్, శ్రీను, జీవన్, నాయకులు అనిల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఇస్లావత్ తండా సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండలంలోని ఇస్లావత్ తండా గ్రామంలో రూ.15లక్షల సీసీ రోడ్డు, సోలార్ లైట్లు, సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శనివారం సర్పంచ్ శంకుస్థాపన చేశాడు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మంగమ్మ, శ్రీనుఅనసూయ, జీపీ కార్యదర్శి షకీల్ అహ్మద్, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి కేశ్య పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మంచి ఫలితాలు



గార్ల: నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న సత్యనారాయణ

గార్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవటంతో మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని గంగపుత సంఘం భవనంలో నలంద జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు గట్ల శ్రీపాల్‌రెడ్డి, వై.కృష్ణప్రసాద్, అధ్యాపకులు ప్రసాద్, రవి శంకర్, నరేష్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న సాయిలు

తొర్రూరు: అన్ని ప్రాంతాల్లో ఏకలవ్య కమ్యూనిటీ భవనాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వైహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 7లక్షల ఎరుకల జనాభా ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు. నియోజకవర్గాల్లో నాంచారమ్మ గుడులు, భూమిలేని ఎరుకలకు గిరిజనబంధు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నడిగడ్డ శ్రీనివాస్, నాయకులు కూతాటి నర్సింహ, దేవసాని సురేష్, నడిగడ్డ సంపత్ పాల్గొన్నారు.

చోరీపై కేసు నమోదు

మహబూబాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని మన్మోహన్‌రెడ్డి కాంప్లెక్స్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన చోరీ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నామని టౌన్ సీఐ వై.సతీష్ శనివారం రాత్రి తెలిపారు. హైదరాబాద్ బర్కత్‌పురాకు చెందిన కానూరి అశ్విన్ కుమార్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం 3రోజుల క్రితం మహబూబాబాద్‌కు వచ్చాడు. ఈ క్రమంలో అతడి కారును మన్మోహన్‌రెడ్డి కాంప్లెక్స్ సమీపంలో గల గల్లీలో పార్కింగ్ చేశాడు. శనివారం ఉదయం కారువద్దకు వెళ్లి చూడగా, ఒక డోర్ అద్దాలు పగులగొట్టి, అందులోని నగదు రూ.1.70లక్షలు, ఒక ల్యాప్‌టాప్, భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర పత్రాలు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. ఈమేరకు గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



డోర్నకల్/కురవి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. స్థానిక గాంధీసెంటర్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన దీక్షలు శనివారం 10వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కార్యదర్శి దాసరి మల్లేశం, ధనలక్ష్మి, పద్మ, లక్ష్మి, దేవిక, జ్యోతి, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూబాబాద్: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఆదుకోవాలని మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సభ్యులు శంతన్ రామరాజు, కమ్మగాని కృష్ణమూర్తి, వీరస్వామి, బాలరాజు, ఖాజా, వేణు అన్నారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శనివారం ఉద్యమకారుల నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యమకారుల ఉనికే ప్రశ్నార్థకంగా మరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు హన్మంత్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బంగారు భవిష్యత్



ప్రచారం చేస్తున్న కనకయ్య

బయ్యారం: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలందరికి బంగారు భవిష్యత్ వస్తుందని భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా శనివారం బయ్యారంలో రెండో రోజు ఆయన పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు సత్తిరెడ్డి, సుమన్, సొసైటీ డైరెక్టర్లు మల్లయ్య, కేతమల్లు, నాయకులు ముసలయ్య, నాగేశ్వరరావు, భద్రయ్య, గోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకుడు రవినాయక్ అన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ రమేష్

గూడూరు: రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడుతుందని సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన జన్మదినం సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. 100 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, మండల ప్రదాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేం వాసుదేవ రెడ్డి, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంపత్, యాకయ్య, కొమ్మాలునాయక్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తిసాగుపై శిక్షణ



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వీరన్న

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్ర మల్యాల, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా రీజినల్ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.వీరన్న మాట్లాడుతూ.. అధిక సాంద్రతలో పత్తి సాగు విధానం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.లక్ష్మీనారాయణ, ఏఓ వెంకన్న, కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు కిషోర్‌కుమార్, క్రాంతికుమార్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంకు శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్హులకు 'దళితబంధు' ఇవ్వాలి

కేసముద్రం: అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు ఇవ్వాలంటూ ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన యాకయ్యతోపాటు పలువురు దళితులు కేసముద్రం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రవీంద్రరావుకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇనుగుర్తిలో అనర్హులకు, అధికార పార్టీ నాయకులకు, సమీప బంధువులకు దళితబంధు కట్టబెట్టారని, వెంటనే విచారణ జరిపి, అర్హులకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

పండ్ల పంపిణీ

దంతాలపల్లి: మండలం అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో గల అమ్మఒడి అనాథాశ్రమంలో వృద్ధులకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గణేశ్, వెంకన్న, అశోక్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

దంతాలపల్లి: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి చైతన్య అన్నారు. మండలంలోని దాట్ల గ్రామంలో ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సుభద్ర, ఆశాలు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

కురవి: దివ్యాంగులను మరుగుజ్జు వికలాంగులు అని కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదరిశ సయ్యద్ ఖాజా అన్నారు. శనివారం మండలంలోని మోద్గులగూడెంలో సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గౌరమ్మ, మహేష్, చంద్రయ్య, వెంకటరాములు, గణేష్, పద్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

నివాళి

గంగారం: మండలంలోని బావురుగొండ గ్రామానికి చెందిన లెక్చరర్ ఈసం సారయ్య, సర్పంచ్ ఈసం సమ్మయ్యల తల్లిగారైన ఈసం పాపక్క అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడె నాగజ్యోతి ఈసం పాపక్క మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

అనారోగ్యంతో సీహెచ్ఓ మృతి

డోర్నకల్: బలపాల కమ్యునిటీ హెల్త్ అధికారి(సీహెచ్ఓ)గా విధులు నిర్వహిస్తున్న ఇందిర(56) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది సంతాపం తెలిపారు.

గడపగడపకు ప్రచారం చేయాలి

దంతాలపల్లి: కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీ పథకాల గురించి కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు యాకన్న, సతీష్, నాయకులు సురేష్, రాంరెడ్డి, పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మహబూబాబాద్: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, సీతారాం, రాజు, శ్రీను, వేణు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రమ్యశ్రీ, రేషన్ డీలర్ దేవకమ్మ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



పెద్దవంగర: ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు నైపుణ్యం పొందాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ బ్యాచ్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ పాల్గొన్నారు.

హోంమంత్రిని బర్తరఫ్ చేయాలి

మరిపెడ రూరల్: ప్రభుత్వ ఉద్యోగి చెంపపై కొట్టిన హోం మంత్రి మహమ్మద్ అలీని వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని జాతీయ బంజార మిషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సొమ్ము కార్యకర్తలకేనా..

నెల్లికుదురు: ప్రభుత్వ సొమ్ము బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకేనా.. నిరుపేద దళితులకు న్యాయం జరిగేదెప్పుడు అంటూ ఇనుగుర్తి మండలం చిన్ననాగారం, నెల్లికుదురు మండలం రావిరాల, మునిగలవీడు గ్రామంలో దళితులు శనివారం రహదారిపై ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో ఎస్సై క్రాంతికిరణ్ మాట్లాడి శాంతింప చేశారు. కార్యక్రమంలో వెంకన్న, యాకయ్య, అయిలయ్య, నాగయ్య పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం.. కేసు నమోదు



డోర్నకల్: స్థానిక పంపుబావితండాకు చెందిన 9వ తరగతి విద్యార్థి కనిపించడం లేదు. పంపుబావితండాకు చెందిన బానోత్ గోవింద్, మాంగిని దంపతుల పెద్ద కుమారుడు భరత్‌చంద్ర మోడల్ స్కూల్‌లో చదువుతున్నాడు. ప్రతీ రోజూ పాఠశాలకు వెళ్లి, తండా సమీపంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో భోజనం చేసి పడుకుంటాడు. ఈనెల 5వ తేదీ రాత్రి హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన భరత్‌చంద్ర తిరిగి రాలేదు. తల్లిదండ్రులు అన్నిచోట్లా వెతికినా ఆచూకీ కనిపించలేదు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నల్లబెల్లం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని చిలుకొయ్యలపాడు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సంతోష్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్మరితండాకు చెందిన బోడ బాబూరావు, సీరోలు మండలం కొర్లకుంటతండాకు చెందిన బానోత్ వెంకన్నకు చెందిన నల్లబెల్లం, పటికను చిలుకొయ్యలపాడుకు చెందిన మహేష్ శనివారం ఆటోలో తరలిస్తుండగా 10 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పటికతోపాటు ఆటో డ్రైవర్ మహేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాబురావు, వెంకన్న పరారీలో ఉన్నారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గిరిజన మహిళకు న్యాయం చేయాలి



నెహ్రూసెంటర్: గిరిజన మహిళ సునీతకు న్యాయం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ భీమానాయక్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. సీనియర్ జర్నలిస్టు మట్టూరి నాగేశ్వర్‌రావు సంఘీభావం తెలుపగా భీమానాయక్ మాట్లాడుతూ.. కేసముద్రం పట్టణానికి చెందిన సందీప్ మాయమాటలు చెప్పి సునీతను పెళ్లి చేసుకుని మోసం చేశాడన్నారు. మోసం చేసిన వ్యక్తిపై చర్య తీసుకుని సునీతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివవర్మనాయక్, ఓయు విద్యార్థి నాయకుడు సురేష్‌నాయక్, బానోత్ విష్ణునాయక్, రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.